MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
బుధవారం 23-09-2026 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్



# కాళేశ్వరం అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

- వచ్చే ఏప్రిల్ నాటికి పనులన్నీ పూర్తి చేయాలి
- రూ.200 కోట్లతో ఆలయ పునర్నిర్మాణం
- గోదావరి పుష్కరాలకు పకడ్బందీ ఏర్పాట్లు
- అధికారులకు మంత్రి శ్రీధర్‌బాబు ఆదేశం

క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి

శ్రీ కాళేశ్వర ముక్తీశ్వరస్వామి ఆలయ పునర్నిర్మాణం, అభివృద్ధి పనులతో పాటు గోదావరి పుష్కరాల ఏర్పాట్లను వేగవంతం చేసి, వచ్చే ఏప్రిల్ నాటికి అన్ని పనులు పూర్తి చేయాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల

మిగతా 5లో

# అధికార పార్టీ నాయకుల చెప్పుచేతల్లో ప్రభుత్వ అధికారులు!

- కరెంట్ కోతలపై ధ్వజమెత్తిన సర్పంచ్ వల్లంల.
- బెల్టుషాపుల నిర్మూలన అంతా బూటకమే.. పల్లెల్లో పదుల సంఖ్యలో లిక్కర్ షాపులు
- మామూళ్ళ మత్తులో ఎక్సైజ్ శాఖ.. నిఘా లోపమే పల్లెలు భ్రష్టు
- ఎమ్మెల్యే అనుచరుల మాటలే వింటారా..! యరుగండ్లపల్లి సమస్యతో మొదలు పెట్టి మండల సమస్యపై ఆరా
- పెన్షన్ దారుల పైన 16 మాయం.. పోస్ట్ ఆఫీస్ బిపీఎంల మాయ జాలం..!?

8లో



# ఆయిల్ ఫామ్ సాగుతో బంగారు భవిష్యత్తు..!

- రైతుల దీర్ఘకాలిక ఆదాయానికి అవకాశం.
- పంట కోత మహోత్సవ కార్యక్రమంలో
- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.
- ఉద్యానశాఖ డైరెక్టర్ యాస్మిన్ భాషా



7లో

# కరువును జాతీయ విపత్తుగా ప్రకటించాలి




**మర్రిగూడ (క్రైమ్ మిర్రర్):** రాష్ట్రంలో నెలకొన్న తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను, ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం డిమాండ్ చేశారు. ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని కరువును జాతీయ విపత్తుగా ప్రకటించి, రైతులను ఆదుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. నష్టపోయిన రైతులకు ఎకరాకు 30 వేల చొప్పున ఆర్థిక సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. మర్రిగూడ మండల పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో, ఎమ్మెల్సీ సత్యం పాల్గొని పలు అంశాలపై మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను, అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సూచించారు. కార్యాలయాలకే పరిమితం కాకుండా గ్రామాల్లో పర్యటించి, ప్రజల ఇబ్బందులను నేరుగా తెలుసుకుని పరిష్కార మార్గాలు చూపాలని అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో తాగునీరు, విద్యుత్ సరఫరా, లోవోల్టేజ్ తదితర సమస్యలు ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నాయని, సమావేశంలో ప్రజాప్రతినిధులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా వ్యవసాయానికి అవసరమైన విద్యుత్ సరఫరాలో అంతరాయాలు లేకుండా చూడాలని, రైతులకు ఇబ్బందులు కలగకుండా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని కోరారు. రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కూడా సమావేశంలో చర్చ జరిగింది. గ్రామాల్లో ప్రజలకు అందాల్సిన ప్రభుత్వ సేవలు సక్రమంగా అందుతున్నాయా లేదా.. అనే విషయాన్ని అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సూచించారు.

### అభివృద్ధి పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యం

గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి పనులను నిబంధనలకు, అనుగుణంగా పూర్తి చేయాలని ప్రజా ప్రతినిధులు కోరారు. నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలను పాటించాలని, ప్రజలకు ఉపయోగపడే విధంగా పనులు చేపట్టాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న సమస్యలను గుర్తించి శాఖల వారీగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సమావేశంలో నిర్ణయించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను అధికారులు సీరియస్‌గా తీసుకుని సకాలంలో పరిష్కరించాలని ఎమ్మెల్సీ సత్యం సూచించారు. గ్రామస్థాయిలో సమస్యలను ముందుగానే గుర్తించి పరిష్కరిస్తే ప్రజలకు ఇబ్బందులు తగ్గుతాయని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ మునయ్య, తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాస్, ఎంపీఓ రవి కుమార్, మండల ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొని ఆయా శాఖలకు సంబంధించిన సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు.

## నిమ్స్‌లో ఏసీబీ కలకలం.. డిప్యూటీ సూపరింటెండెంట్ లక్ష్మీభాస్కర్ ఇంట్లో సోదాలు

ఎర్రగడ్డలో లక్ష్మీభాస్కర్‌కు చెందిన కల్పతరువు అపార్ట్‌మెంట్స్ సహా ఆయన కుటుంబసభ్యులు, సన్నిహితులు, బంధువుల నివాసాల్లోను సోదాలు నిర్వహించారు. ఏసీబీ అధికారులు బృందాలుగా ఏర్పడి పలు చోట్ల తనిఖీలు చేశారు. నిమ్స్‌లో ఫైల్స్ పరిశీలించారు. ఇప్పటికే కొన్ని అక్రమాస్తులు గుర్తించినట్లు సమాచారం. నిమ్స్ చరిత్రలో ఒక అధికారిపై మొట్టమొదటిసారిగా ఏసీబీ దాడులు జరిగాయని, గతంలో రిటైర్డ్ ఉద్యోగులపై జరిగినప్పటికీ సర్వీసులో ఉన్నవారిపై జరగడం ఇదే మొదటిసారి అని నిమ్స్ ఉద్యోగులు తెలిపారు. లక్ష్మీభాస్కర్‌పై అనేక ఆరోపణలు ఉన్నాయని, ఆయనపై గతంలోనే కేసులు ఉండగా, నిమ్స్‌లో జరిగే ప్రతి పనిలోను లక్ష్మీభాస్కర్‌కు ముడుపులు ముట్టనిదే ఆ పని జరగదని ఆయనను ఎవరైనా వ్యతిరేకిస్తే వారిపై అధికారికంగా, రాజకీయంగా ఒత్తిడి చేయించి ఇబ్బందులు పెడుతారని పలువురు ఉద్యోగులు చెప్పారు.

### మంత్రి పీఏతో పాటు మాజీ డైరెక్టర్ హస్తం..

లక్ష్మీభాస్కర్ నిమ్స్ డిప్యూటీ సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న సమయంలోనే సంస్థలో నియామకాల విషయంలో పెద్ద ఎత్తున లావాదేవీలు నిర్వహించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ వ్యవహారంలో లక్ష్మీభాస్కర్‌తో పాటు సంబంధిత శాఖ మంత్రి పీఏ, మాజీ డైరెక్టర్ కూడా భాగస్వాములయ్యారని వారి సహకారంతోనే నియామకాలు కొనుగోళ్లు, కాంట్రాక్టుల్లో పెద్ద ఎత్తున వసూళ్లు చేశారనే చర్చ జరుగుతోంది. ప్రధానంగా నిమ్స్‌లో 440 అన్‌స్కిల్డ్ ఉద్యోగులను నియమించారని, వీరంతా ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో నియామకమైనవారు కాగా వీరిలో ఒక్కొక్కరి దగ్గర సుమారు లక్షన్నర నుంచి రెండులక్షల వరకు వసూలు చేసినట్లు తెలిసింది. మరో 81 స్కిల్డ్ ఉద్యోగుల నియామకాల్లో ఒక్కొక్కరి దగ్గర రూ.5లక్షలు వసూలు చేసినట్లు నిమ్స్ వర్గాలు చర్చించుకుంటున్నాయి. సుమారు 8వందల మందిని ఒక్కొక్కరి దగ్గర రెండు నుంచి ఐదు లక్షల వరకు వసూలు చేసి తీసుకుని నియామకం చేశారంటూ ఆరోపణలు ఉన్నాయి. ఇందులో కూడా మాజీ డైరెక్టర్ సంతకానికి ఒక రేటు పెట్టి ఆ రేటు ప్రకారమే డబ్బులు ఇచ్చారని, ఇక మంత్రి పీఏకు వాటాలు పంపి అందరిని మేనేజ్ చేస్తూ వందల కోట్ల ఆస్తులు సంపాదించారంటూ లక్ష్మీభాస్కర్‌పై గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇది మాత్రమే కాకుండా మందులు, వైద్య పరికరాల కొనుగోళ్లు, కాంట్రాక్టర్లకు పనులు కేటాయించి వారి దగ్గర నుంచి కమీషన్లు తీసుకోవడం వంటి ఆరోపణలు కూడా వెల్లువెత్తుతున్నాయి. ఈ మొత్తం దందాలో లక్ష్మీభాస్కర్‌తో పాటు మంత్రి పీఏ, మాజీ డైరెక్టర్ కూడా ఉన్నారని లక్ష్మీభాస్కర్ చేసిన అక్రమాలకు మాజీ డైరెక్టర్ వంత పాడి సంతకాలు పెట్టిన కారణంగా ఆయనకు కావలసినంత ముడుపులు ముట్టాయని నిమ్స్‌లో చెప్పుకుంటున్నారు. ఇటీవల నిమ్స్‌లో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రోబోటిక్స్ టెక్నాలజీ విషయంలో కూడా తమ వాటాలు అందిన తర్వాతనే వెలుగులోకి రానిచ్చారంటూ నిమ్స్‌లో ఒక కీలక అధికారి తెలిపారు. అంతేకాకుండా లక్ష్మీభాస్కర్ నిమ్స్‌లో కొందరు మహిళలు, పేషెంట్ల బంధువుల పై వ్యవహరించే తీరుపై కూడా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నిమ్స్ ఆసుపత్రిలో అక్రమాలు జరిగాయంటే వాటి వెనుక లక్ష్మీభాస్కర్ ఉంటారంటూ ఉద్యోగులంతా చెప్పుకుంటారు. ఈ వ్యవహారం మొత్తం భాస్కర్ సార్‌కే తెలుస్తుందని ఆయనకు చెప్పకుండా నిమ్స్‌లో ఒక్క చీమ కూడా కదలదని వ్యంగ్యంగా మాట్లాడుకుంటారు. నిమ్స్‌లో చిన్న పని జరగాలన్నా ఏదైనా ఫైల్ కదలాలన్నా లక్ష్మీభాస్కర్‌ను సంప్రదించాల్సిందేనని కాంట్రాక్టర్లు చెప్పారు. ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారంటూ ఆరోపణలు ఎదుర్కొంటున్న డాక్టర్ లక్ష్మీభాస్కర్ నిమ్స్ ఆసుపత్రిలో దాదాపు 20 ఏళ్లుగా వివిధ హోదాల్లో పనిచేస్తున్నారు. ఐదేళ్లుగా అదనపు సూపరింటెండెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు.




## స్వచ్ఛతపై అవగాహన.. వ్యర్థాల వేర్పాటుపై సూచనలు

**పెద్దపెల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ , సెప్టెంబర్ 22: న్యూస్:** కమాన్‌పూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సర్పంచ్ రంగు సత్యనారాయణగౌడ్ మరియు ఉప సర్పంచ్ రఫిక్ సోయల్ ఆధ్వర్యంలో మంగళవారం 'స్వచ్ఛతా హీ సేవా' కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెద్దపల్లి డీఆర్‌డీఏ అధికారి ఎం. కలిందిని, జిల్లా స్వచ్ఛ భారత్ మిషన్ కోఆర్డినేటర్ రాఘవులు హాజరై పారిశుద్ధ్యం, వ్యర్థాల నిర్వహణపై అవగాహన కల్పించారు. సెప్టెంబర్ 17న ప్రారంభమైన స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం అక్టోబర్ 2న నిర్వహించే గ్రామసభలతో ముగియనుందని తెలిపారు. ఇంటి వద్దనే వ్యర్థాలను వేరు చేసి ఇవ్వడం ద్వారా గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు వ్యర్థాల నిర్వహణను మరింత సమర్థవంతంగా చేపట్టవచ్చని వివరించారు. తడి వ్యర్థాలను ఆకుపచ్చ రంగు డబ్బాలో, పొడి వ్యర్థాలను నీలిరంగు డబ్బాలో వేయాలని సూచించారు. వంటగది వ్యర్థాలు, పండ్ల తొక్కలు, ఆహార అవశేషాలు, పూలు తదితరాలను తడి వ్యర్థాలుగా పేర్కొన్నారు. ప్లాస్టిక్, కాగితం, గాజు, లోహం, కలప, రబ్బరు తదితరాలను పొడి వ్యర్థాలుగా వేరు చేయాలన్నారు. ఉపయోగించిన డైపర్లు, శానిటరీ న్యాప్కిన్లు, టాంపూన్లు, కండోమ్స్ వంటి శానిటరీ వ్యర్థాలను ఎరుపు రంగు డబ్బాలో వేయాలని సూచించారు. పెయింట్, పురుగుమందుల డబ్బాలు, బల్బులు, బ్యాటరీలు, పాదరస థర్మామీటర్లు, వాడిన సూదులు, మందులు వంటి ప్రత్యేక జాగ్రత్త అవసరమైన వ్యర్థాలను నల్ల రంగు డబ్బాలో వేయాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛతను బాధ్యతగా తీసుకుని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అధికారులు కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో ప్రియాంక, ఎంపీఓ సౌమ్య, ఏపీఎం పద్మ, ఉపసర్పంచ్ రఫిక్ సోహెల్, పంచాయతీ కార్యదర్శి రాము, వార్డు సభ్యులు మెరుగు కుమార్, సీసీ బిక్షపతి, సీఏలు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు, మహిళా సంఘాల సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

## బాలాపూర్ గణనాథుడి సన్నిధిలో బీఆర్ఎస్ నేతల ప్రత్యేక పూజలు పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** దేశవ్యాప్తంగా ప్రసిద్ధిగాంచిన బాలాపూర్ గణేష్ ఉత్సవాల్లో కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, బీఆర్ఎస్ రాష్ట్ర మీడియా ప్యానలిస్టు, సర్పంచుల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు గూడూరు లక్ష్మీ నర్సింహ్మారెడ్డి పాల్గొని గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక అర్చనలు నిర్వహించి ఆశీస్సులు పొందారు. అనంతరం ఉత్సవ కమిటీ నిర్వాహకులు జైపాల్ యాదవ్, లక్ష్మీ నర్సింహ్మారెడ్డిని శాలువాలతో ఘనంగా సత్కరించి, బాలాపూర్ గణపతి ప్రసిద్ధ లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని గణనాథుడిని ప్రార్థించినట్లు తెలిపారు. బాలాపూర్ గణేష్ ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో కొనసాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు నిరంజన్‌రెడ్డి, సభ్యులు వంగేటి లక్ష్మారెడ్డి, చిగురింత శ్రీరాంరెడ్డి, ఎల్లారెడ్డి, శ్రీనివాస్‌గుప్తా, సంపత్, మున్నా, స్నికిత్‌రెడ్డి, భక్తులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## శేరిలింగంపల్లి ఎంఆర్పీఎస్ మండల అధ్యక్షుడిగా మీయాపురం సుధాకర్ కు మహిళల ఘన సన్మానం...

**క్రైమ్ మిర్రర్ :** శేరిలింగంపల్లి శేరిలింగంపల్లి ఎంఆర్పీఎస్ మండల అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన మీయాపురం సుధాకర్ ను సోమవారం ఖాజాగూడ గ్రామ మహిళలు, అక్కాచెల్లెళ్లు ఘనంగా సన్మానించారు. శేరిలింగంపల్లి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఎంఆర్పీఎస్ మహిళా నాయకులు ఆయన నివాసానికి వచ్చి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మీయాపురం సుదర్శన్ మాట్లాడుతూ.. తనను మండల అధ్యక్షుడిగా ఎన్నుకున్న ఎంఆర్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందా కృష్ణ మాదిగ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం మందా కృష్ణ మాదిగ అడుగుజాడల్లో నడుస్తానని, అన్ని వర్గాలను కలుపుకొని ముందుకు వెళ్తానని పేర్కొన్నారు. అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తానని, ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల సంక్షేమం కోసం అన్న పిలుపు మేరకు నిరంతరం కృషి చేస్తానని మహిళలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మహిళా నాయకులు పారిజాత, సునీత, తదితరులు పాల్గొన్నారు.

## సహజ వ్యవసాయంతో రైతులకు మేలు: జ్యోతి రెడ్డి

**జ్యోతి రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం**

**క్రైమ్ మిర్రర్, నార్కట్‌పల్లి :** రైతులు రసాయన ఎరువులు, పురుగుమందులపై అధికంగా ఆధారపడకుండా సహజ వ్యవసాయ పద్ధతులను అవలంబించాలని డా. జ్యోతి రెడ్డి దుడ్లిపాల సూచించారు. తక్కువ పెట్టుబడితో నాణ్యమైన దిగుబడులు సాధించేలా రైతులను ప్రోత్సహించేందుకు జ్యోతి రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నార్కట్‌పల్లిలో సహజ వ్యవసాయంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు సహజ వ్యవసాయం ప్రాముఖ్యత, నేల ఆరోగ్యం, సేంద్రియ ఎరువుల వినియోగం, దేశీ ఆవు ఆధారిత వ్యవసాయ పద్ధతులు, పర్యావరణ పరిరక్షణ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. రసాయన ఆధారిత వ్యవసాయం కారణంగా సాగు ఖర్చులు పెరుగుతున్న నేపథ్యంలో, సహజ వ్యవసాయ పద్ధతుల ద్వారా ఖర్చులను తగ్గించుకోవడంతో పాటు నేల సహజ సారాన్ని కాపాడుకోవచ్చని నిర్వాహకులు వివరించారు. కార్యక్రమంలో భాగంగా జ్యోతి రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రైతులకు సేంద్రియ ఎరువులను పంపిణీ చేశారు. రైతులు తమ పొలాల్లో సహజ వ్యవసాయ పద్ధతులను దశలవారీగా ఆచరణలోకి తీసుకురావాలని నిర్వాహకులు సూచించారు. ఆరోగ్యకరమైన నేల, ఆరోగ్యకరమైన పంట, ఆరోగ్యకరమైన సమాజం అనే లక్ష్యంతో రైతుల్లో సహజ వ్యవసాయంపై అవగాహన పెంచేందుకు ఫౌండేషన్ తరపున కార్యక్రమాలను కొనసాగిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్నాటి వెంకన్న, ఏఓ గౌతమ్, ఏఈఓ శిరీషతో పాటు రైతులు, స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




# కోడంగల్ హాస్పిటల్, హాస్టళ్లలో,శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో దోబీ పోస్టులు భర్తీ చేయాలి: గోపి రజక

**బట్టలు ఉతికే కాంట్రాక్టులు రజకులకే ఇవ్వాలి**

**జిల్లా అధ్యక్షులు సిహెచ్. రవీందర్**

**క్రైమ్ మిర్రర్,కోడంగల్:** కోడంగల్ పట్టణంలో నూతనంగా నిర్మించిన 320 పడకల హాస్పిటల్‌లో ఖాళీగా ఉన్న దోబీ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక కోరారు. అలాగే బీసీ వెల్ఫేర్ గురుకుల పాఠశాల, మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల, తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ ,మహాత్మా జ్యోతిరావు పూలే దౌల్తాబాద్ గురుకుల పాఠశాల, ఇంజనీరింగ్ కళాశాల, నర్సింగ్ కళాశాల హాస్టళ్లలోని దోబీ పోస్టులతో పాటు నూతనంగా నిర్మిస్తున్న శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో దోబీ పోస్టులను భర్తీ చేయాలని సంబంధిత అధికారులకు రజక నాయకులు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సిహెచ్ రవీందర్ మాట్లాడుతూ, కోడంగల్ నియోజకవర్గంలో కొత్తగా ఏర్పాటవుతున్న హాస్పిటల్, దేవాలయం, హాస్టళ్లలో దోబీ పోస్టులను భర్తీ చేసి రజక నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. బట్టలు ఉతికే కాంట్రాక్టులను కూడా రజకులకే కేటాయించాలని



విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు సిహెచ్ మొగులప్ప, జిల్లా ఉపాధ్యక్షులు గడ్డమీది వెంకటప్ప దౌల్తాబాద్ ,బాలప్ప,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సిహెచ్ అశోక్ ,కోడంగల్ మండల అధ్యక్షులు సిహెచ్ మొగులప్ప, జిల్లా అధ్యక్షురాలు సిహెచ్ లక్ష్మీ, జిల్లా ఉపాధ్యక్షురాలు లలిత,దౌల్తాబాద్ వెంకటయ్య, శ్యామప్ప,ఇస్త్రీ కృష్ణ దౌల్తాబాద్, ఇందిరమ్మ, ఆనందమ్మ, లక్ష్మీ,రుక్కమ్మ, కాసమ్మ,లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# అంతమ్మగూడెం, దోతిగూడెం గ్రామాల్లోని కెమికల్ పరిశ్రమలను తక్షణమే తొలగించాలి

**-- గౌరెల్లి - భద్రాచలం రహదారిలో భూములు కోల్పోయిన రైతులకు బహిరంగ మార్కెట్ రేటు ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని**

**-- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ డిమాండ్**

**క్రైమ్ మిర్రర్ ,యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:** పోచంపల్లి మండల పరిధిలోని అంతమ్మగూడెం, దోతిగూడెం గ్రామాలలో కొనసాగుతున్న కెమికల్ పరిశ్రమల వల్ల స్థానిక ప్రజలు, రైతాంగం తీవ్రమైన కాలుష్య సమస్యలు ఎదుర్కొంటున్నారని, అనేక జబ్బులకు గురవుతున్నారని, పండే పంటలు తినే ఆహారం విషముగా మారుతుందని వెంటనే విషము విదజల్లే పరిశ్రమలను ఆయా గ్రామాలలో తొలగించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. మంగళవారం సిపిఎం పోచంపల్లి మండల కమిటీ సమావేశం మండల కార్యదర్శివర్గ సభ్యులు ప్రసాదం విష్ణు అధ్యక్షతన జరగగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా వారు హాజరై మాట్లాడుతూ కెమికల్ పరిశ్రమల నుండి వెలువడుతున్న విషపూరిత రసాయనాలు, పొగ, వ్యర్థాల వల్ల తీవ్రమైన వాయు, నీటి కాలుష్యం ఏర్పడి ప్రజల జీవన పరిస్థితులు పూర్తిగా దెబ్బతిన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాలుష్యం కారణంగా వ్యవసాయ భూములు, సాగునీరు, భూసారం నశించి పంటలు పండే పరిస్థితి లేకుండా పోయిందని, దీంతో రైతులు, వ్యవసాయ కూలీలు, చేతివృత్తుల వారు తమ జీవనోపాధిని కోల్పోతున్నారని పేర్కొన్నారు. మరీ ముఖ్యంగా, ఈ రసాయన కాలుష్యం వల్ల గ్రామాల్లోని ప్రజలు క్యాన్సర్, చర్మవ్యాధులు, కిడ్నీ సమస్యలు వంటి తీవ్రమైన ప్రాణాంతక రోగాల బారిన పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీలలో స్థానికులకు చోటు కల్పించకపోవడం, నష్టపోయిన రైతులను సరిగ్గా గుర్తించకపోవడం కూడా చాలా దారుణమని అన్నారు. ఇప్పటికైనా ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న అంతమ్మగూడెం, దోతిగూడెం గ్రామాల్లోని కెమికల్ పరిశ్రమలను వెంటనే అక్కడి నుండి తొలగించి కాలుష్యం వల్ల నష్టపోయిన రైతాంగానికి, భూములకు, పంటలకు జరిగిన నష్టాన్ని శాస్త్రీయంగా అంచనా వేసి పూర్తి స్థాయిలో న్యాయమైన నష్టపరిహారం చెల్లించాలి వారు డిమాండ్ చేశారు. గౌరెల్లి - భద్రాచలం రహదారి నిర్మాణంలో భూములు కోల్పోతున్న పోచంపల్లి, వలిగొండ మండలాల రైతులకు ప్రస్తుత మార్కెట్ ధరల ప్రకారం న్యాయమైన నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రోడ్డు విస్తరణ పేరుతో రైతుల నుంచి సేకరిస్తున్న భూములకు ప్రభుత్వం కాలం చెల్లిన 2022 నాటి ప్రభుత్వ విలువల ప్రకారం నష్టపరిహారం ఇవ్వడం దుర్మార్గమన్నారు. ప్రస్తుత బహిరంగ




మార్కెట్ ధరలు ప్రభుత్వం నిర్ణయించిన రేట్ల కంటే దాదాపు 5 రెట్లు అదనంగా ఉన్నాయని గుర్తుచేశారు. ప్రభుత్వం ఇచ్చే అరకొర నష్టపరిహారంతో రైతులు కనీసం పది గుంటల భూమిని కూడా తిరిగి కొనుగోలు చేయలేని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకే జిల్లాలో, పక్కపక్క మండలాల్లోనే భూసేకరణ పరిహారంలో తీవ్రమైన వ్యత్యాసాలు చూపడం సరైనది కాదన్నారు. రీజినల్ రింగ్ రోడ్డు (ట్రిబుల్ ఆర్) కోసం చౌటుప్పల్ మరియు ఇతర మండలాల్లో సేకరిస్తున్న భూములకు ఎకరాకు రూ. 38 లక్షల నుండి రూ. 1.2 కోట్ల వరకు నష్టపరిహారం చెల్లిస్తున్నప్పుడు, ఈ జాతీయ రహదారి బాధితులకు మాత్రం కేవలం రూ. 11 లక్షల నుండి రూ. 29 లక్షల లోపే పరిహారం కేటాయించడం తీవ్ర వివక్షేనని మండిపడ్డారు. ప్రస్తుతం ఈ ప్రాంతాలలో మార్కెట్ విలువ ఎకరాకు రూ. 1.50 లక్షల నుండి రూ. 2 కోట్ల వరకు ఉందని స్పష్టం చేశారు. గతంలో జిల్లా కలెక్టర్ గారు ఇచ్చిన హామీ ప్రకారం ఆర్బిట్రేషన్ ఆధారంగా 80% అదనపు నష్టపరిహారం చెల్లించేలా తక్షణమే చర్యలు చేపట్టాలని నర్సింహ కోరారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి, మండల కార్యదర్శివర్గ సభ్యులు మంచాల మధు, గూడూరు బుచ్చిరెడ్డి, మండల కమిటీ సభ్యులు పత్తి బిక్షపతి, హామీ జంగారెడ్డి, కలుకూరి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

## సలార్పూర్ పాఠశాల సమస్యలను అడిగి తెలుసుకున్న ఎన్ఎస్‌యూఐ నాయకులు



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** కడ్తాల్ మండలం సలార్పూర్ గ్రామంలోని పాఠశాలలో జిల్లా, మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఉపాధ్యాయులను కడ్తాల్ మండల ఎన్ఎస్‌యూఐ నాయకులు కర్రె దర్శన్, పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయుల సేవలను అభినందిస్తూ శాలువాలతో సత్కరించి, వారి విద్యా సేవలకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎన్ఎస్‌యూఐ నాయకులు పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న విద్యా బోధన, పాఠశాలలో ఉన్న మౌలిక వసతులు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు, ఉపాధ్యాయుల అవసరాల గురించి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు వారికి అనుకూలమైన వాతావరణం కల్పించాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. ప్రీ ప్రైమరీ పాఠశాల కావడంతో ప్రస్తుతం ఉన్న తరగతి గదులు విద్యార్థుల సంఖ్యకు సరిపోవడం లేదని తెలిపారు. తరగతి గదుల కొరత కారణంగా చిన్నారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అదనపు తరగతి గదులు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని వివరించారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో మౌలిక వసతులను మెరుగుపరచాల్సిన అవసరం ఉందని తెలిపారు. పాఠశాల సమస్యలను తెలుసుకున్న ఎన్ఎస్‌యూఐ నాయకులు స్పందిస్తూ.. విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని తరగతి గదుల కొరత సమస్యను సంబంధిత ఉన్నతస్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థుల విద్యకు సంబంధించిన సమస్యల పరిష్కారంలో ఎన్ఎస్‌యూఐ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఉపాధ్యాయులను సన్మానించడం ద్వారా వారి సేవలను గుర్తించి ప్రోత్సహించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని ఎన్ఎస్‌యూఐ నాయకులు పేర్కొన్నారు. విద్యార్థులకు మెరుగైన విద్య, పాఠశాలలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు తమ వంతు కృషి కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పి. యాదయ్య, మణిదీప్ రాజ్, పవన్ కళ్యాణ్, కర్రె దర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లా డీసీసీ నూతన అధ్యక్షురాలు చిగిరింత పారిజాత నరసింహారెడ్డికి ఘన సత్కారం..

**క్రైమ్ మిర్రర్ శేరిలింగంపల్లి,:** రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షురాలిగా నియమితులైన చిగిరింత పారిజాత నరసింహారెడ్డి ని కాంగ్రెస్ పార్టీ, ఐ ఎన్ టి యు సి, టీపీసీసీ లేబర్ సెల్ నాయకులు, నాయకురాళ్లు ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన డిసిసి అధ్యక్షురాలుగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తూ కార్యకర్తలతో సమన్వయంతో ముందు సాగాలని వారు ఆకాంక్షించారు. రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలుగా చిగురింత పారిజాత నరసింహారెడ్డి ని నియమించిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ కి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి కి, తెలంగాణ రాష్ట్ర పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కి, మరియు కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, టీపీసీసీ లేబర్ సెల్ రాష్ట్ర వైస్ చైర్మన్ నల్ల సంజీవ రెడ్డి, టీపీసీసీ లేబర్ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వీరమల్ల వీరేందర్ గౌడ్, టీపీసీసీ లేబర్ సెల్




రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, శేరిలింగంపల్లి నియోజకవర్గం ఏ -బ్లాక్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఉయ్యూరు శ్రీదేవి, మహేశ్వరం నియోజవర్గం మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీ సమత, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి , టీపీసీసీ లేబర్ సెల్ గ్రేటర్ హైదరాబాద్ జనరల్ సెక్రటరీ ముద్దంగుల తిరుపతి, టీపీసీసీ లేబర్ సెల్ శేరిలింగంపల్లి నియోజకవర్గం జనరల్ సెక్రటరీ బ్రహ్మానందం నాగరాజ్, ఉమ్మడి మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అడ్వైజర్, మియాపూర్ డివిజన్ మాజీ వార్డు మెంబర్ సంగీత వీరేందర్ గౌడ్, ముద్దంగుల హేమంత్ కుమార్ పాల్గొన్నారు.

# వడ్డెర అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం...

**క్రైమ్ మిర్రర్ మాదాపూర్:** మాదాపూర్ డివిజన్ పరిధిలోని గుట్టల బేగంపేట్ లో వడ్డెర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. వినాయక చవితి ఉత్సవాల ముగింపు సందర్భంగా నిర్వహించిన ఈ అన్నదానంలో స్థానికులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. నిరుపేదలకు, వృద్ధులకు కడుపునిండా భోజనం పెట్టడం ఎంతో సంతోషంగా ఉందని నిర్వాహకులు తెలిపారు. సేవా కార్యక్రమాల్లో వడ్డెర యూత్ అసోసియేషన్ ఎల్లప్పుడూ ముందుంటుందని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని అసోసియేషన్ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్, సభ్యులు, స్థానిక నాయకులు,



యువకులు తదితరులు పాల్గొన్నారు. సహకరించిన అందరికీ కృతజ్ఞతలు చెప్పారు.



# అన్నదానం మహాదానం

**క్రైమ్ మిర్రర్,మంగపేట:** అన్ని దానాలలోకెల్లా అన్నదానం మహా దానమని వినాయక మండపం వ్యవస్థాపక అధ్యక్షుడు వత్సవాయి శ్రీధర్ వర్మ అన్నారు. మండలంలోని అఖినేపల్లి మల్లారం గ్రామంలో వినాయక నవరాత్రి మహోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద మంగళవారం అన్నదాన వితరణగా వత్సవాయి శ్రీధర్ వర్మ,రోజా దంపతుల ఆధ్వర్యంలో 700 మందికి మహా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ముందుగా మండపంలో స్వామి వారికి ప్రత్యేక అభిషేక పూజలు చేశారు. ఇరు పక్కల గ్రామాల నుంచి వందలాది మంది పైగా భక్తులు తరలివచ్చి స్వామి వారిని దర్శించుకుని అన్న,తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఉత్సవ కమిటీ తగిన ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా వినాయక మండపం వ్యవస్థాపక అధ్యక్షుడు వత్సవాయి శ్రీధర్ వర్మ మాట్లాడుతూ వినాయక నవరాత్రి మహోత్సవాలు ప్రస్తుతం 2026 నాటికి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా భక్తులు 21రకాల నైవేద్యాలు తీసుకురావడమే కాక గ్రామ యువత ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాలు పంచుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. వినాయకుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలు,ఆయురారోగ్యాలతో కలకాలం వర్ధిల్లాలని ఆకాంక్షించారు. మహా అన్నదాన కార్యక్రమానికి సహకరించిన గ్రామ యువతకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు వత్సవాయి వశిష్ట ఆజాద్, చిట్టూరి రవిచంద్, అప్పినబోయిన మనోజ్, దూలగొండ పవన్ కళ్యాణ్, చెట్టుపల్లి వంశీ, చెట్టుపల్లి నీరజ్, చెట్టుపల్లి నవదీప్, రూప వెంకట్, కంతి సాయి కుమార్, చెట్టుపల్లి భరత్, సెగ్గం నవీన్, ఎస్.కె. రభీఉల్లా, అప్పినబోయిన బన్ను తదితరులు పాల్గొన్నారు.

# సుదర్శన్ నగర్ లో 11 ఏళ్లుగా మట్టి గణపతికి పూజలు.



**క్రైమ్ మిర్రర్ శేరిలింగంపల్లి:** శేరిలింగంపల్లి పరిధిలోని సుదర్శన్‌నగర్ కాలనీ గణేష్ ఉత్సవ సమితి గత 11 ఏళ్లుగా మట్టి వినాయకుడిని ప్రతిష్ఠిస్తూ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తోంది. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యమిస్తూ ఏటా మట్టి విగ్రహాన్నే ప్రతిష్ఠించడం ద్వారా సమితి ఆదర్శంగా నిలుస్తోంది. ఈ సందర్భంగా ఉత్సవ సమితి సభ్యులు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి పర్యావరణ పరిరక్షణకు తమవంతు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. రానున్న రోజుల్లో కూడా మన పిల్లలకి గాని చుట్టుపక్కనిలా ప్రజల గాని మన సాంస్కృతి సంప్రదాయాలు నేర్పించి మట్టి వినాయకుని పూజించాలని చెప్పుకు వచ్చారు.

# విద్యుత్ కోతలపై బీఆర్ఎస్ మెరుపు ధర్నా



రావిచెడు విద్యుత్ సబ్‌స్టేషన్ ముట్టడి.. రైతులతో కలిసి రోడ్డుపై బైఠాయించిన బీఆర్ఎస్ నాయకులు

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (కడ్తాల్):** కల్వకుర్తి నియోజకవర్గంలో విద్యుత్ కోతలను నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం మెరుపు ధర్నా నిర్వహించారు. కడ్తాల్ మండలం రావిచెడు గ్రామంలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌ను బీఆర్ఎస్ నాయకులు, రైతులు ముట్టడించారు. విద్యుత్ కోతల కారణంగా రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ఈ ఆందోళన చేపట్టినట్లు నాయకులు తెలిపారు. ఈ ధర్నాలో రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ నాయకుడు, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్తో కలిసి ఆయన రైతులతో రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు విద్యుత్ సరఫరాలో అంతరాయాలు పెరిగాయని ఆరోపించారు. విద్యుత్ కోతల కారణంగా పంటలకు సాగునీరు అందక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. పంటలు ఎండిపోయే పరిస్థితులు ఏర్పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. రైతులకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. రావిచెడు విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద జరిగిన ఈ ధర్నాలో కడ్తాల్ మండలానికి చెందిన పలువురు రైతులు పాల్గొని తమ సమస్యలను నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాలు లేకుండా చర్యలు తీసుకోవాలని, రైతులకు ఇబ్బందులు కలగకుండా విద్యుత్ సరఫరాను పర్యవేక్షించాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ దశరథ్ నాయక్, డీసీసీబీ డైరెక్టర్ గంప వెంకటేష్, రాష్ట్ర మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు ఎల్.ఎన్.రెడ్డి, మాజీ సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు గోపాల్ నాయక్, నరసింహ, గోపాల్‌తో పాటు వివిధ గ్రామాల సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అధికారులను ఆదేశించారు. మంగళవారం కాళేశ్వరంలోని దేవస్థానం ఈవో కార్యాలయంలో రెవెన్యూ, పోలీస్, అటవీ, దేవాదాయ, ఆర్అండ్‌బీ, ఇరిగేషన్, పంచాయతీరాజ్, విద్యుత్, ఆర్‌డబ్ల్యూఎస్, ఆర్టీసీ తదితర శాఖల అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు.

### రూ.200 కోట్లతో ఆలయ అభివృద్ధి

కాళేశ్వరం ఆలయ పునర్నిర్మాణం, అభివృద్ధి కోసం ప్రభుత్వం రూ. 200 కోట్ల నిధులు మంజూరు చేసిందని మంత్రి తెలిపారు. ఇప్పటికే ప్రారంభమైన పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ నాణ్యత విషయంలో రాజీపడరాదని స్పష్టం చేశారు. దేవుడి నిధుల వినియోగంలో పూర్తి పారదర్శకత, జవాబుదారీతనం ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

### పుష్కరాలకు పకడ్బందీ ఏర్పాట్లు

రాష్ట్రవ్యాప్తంగా సుమారు రూ. 1,000 కోట్ల అంచనా వ్యయంతో గోదావరి పుష్కరాలను వైభవంగా నిర్వహించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోందని శ్రీధర్‌బాబు తెలిపారు. కాళేశ్వరం క్షేత్రానికి ఉన్న ప్రత్యేక ప్రాధాన్యాన్ని దృష్టిలో ఉంచుకుని పుష్కరాల ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని అధికారులకు సూచించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన మౌలిక వసతులు, రహదారులు, తాగునీరు, విద్యుత్, పారిశుధ్యం, రవాణా తదితర అంశాలపై శాఖల వారీగా సమన్వయంతో చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

### అనుమతుల ప్రక్రియ వేగవంతం చేయాలి

అభివృద్ధి పనులకు అవసరమైన మట్టి సేకరణతో పాటు ఇతర అనుమతుల ప్రక్రియను అటవీ శాఖ అధికారులు సమన్వయంతో వేగవంతం చేయాలని మంత్రి కోరారు. పనుల ప్రాధాన్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఇంజినీరింగ్ అధికారులు కాళేశ్వరంలోనే ఉండి పనులను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. పనుల పురోగతిని కాటారం సబ్ కలెక్టర్ గౌరవ్ శర్మ ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, వివిధ శాఖల మధ్య అవసరమైన సమన్వయం చేయాలని సూచించారు.



### క్షేత్ర ప్రాశస్త్యం మరింత పెంచాలి

అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంట్రాక్టర్లు సమన్వయంతో పనిచేసి కాళేశ్వరం క్షేత్ర ప్రాశస్త్యాన్ని మరింత పెంచాలని మంత్రి శ్రీధర్‌బాబు పిలుపునిచ్చారు. అంతకుముందు ఆలయ పునర్నిర్మాణ పనులను మంత్రి పరిశీలించారు. అనంతరం ఈవో కార్యాలయంలో వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపట్టనున్న పనులపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌ను పరిశీలించి అధికారులకు పలు సూచనలు జారీ చేశారు.

### పలువురు అధికారులు, ప్రజాప్రతినిధుల హాజరు

ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ కమిషనర్ హనుమంతరావు, ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ధార్మిక సలహాదారు గోవింద హరి, అటవీశాఖ అధికారి కిష్టా గౌడ్, కాటారం సబ్ కలెక్టర్ గౌరవ్ శర్మ, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఉపాధిహామీ పథకం రాష్ట్ర డైరెక్టర్ దండు రమేష్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజాబాబు, దేవాలయ శిల్పి స్థపతి బాలసుబ్రహ్మణ్యం, దేవాలయ చైర్మన్ మోహన్ శర్మ, కాటారం మార్కెట్ కమిటీ చైర్మన్ పంతగాని తిరుమల, సింగిల్ విండో చైర్మన్ తిరుపతి రెడ్డి, దేవస్థానం డైరెక్టర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, దేవాదాయ, ఇరిగేషన్, పంచాయతీరాజ్, విద్యుత్, ఆర్అండ్‌బీ, ప్రణాళిక శాఖల అధికారులు, ఆర్కిటెక్ట్ సూర్యనారాయణమూర్తి, సర్పంచ్ మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.



## ఖమ్మం రూరల్ మండల లో గణేశ్ మండపాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరికీ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షిస్తూ ఖమ్మం రూరల్ మండల లోని తల్లంపాడు గ్రామం గణేష్ నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వివిధ గణేశ్ మండపాలను సందర్శించి మరియు అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండప నిర్వాహకులు, భక్తులు మంత్రి కి ఘన స్వాగతం పలికారు రాష్ట్రం అభివృద్ధి పథంలో మరింత ముందుకు సాగాలని, ప్రతి కుటుంబంలో ఆనందాలు నిండాలని మంత్రి వినాయకుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, తోట వీరభద్రం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మద్దిమల్లారెడ్డి, సర్పంచ్ అంబేద్కర్,కావీజ డైరెక్టర్ తేజావత్ పంతులు నాయక్, చింతమళ్ళ రవి, లింగా శ్రీనివాసరావు, గునిగంటి సురేష్, గునిగంటి రమేష్, భద్రిసాయి,భారీ విజయ్ కుమార్, అశోక్, తదితరులు పాలొన్నారు

## మాదాపూర్ లో రాంగ్ రూట్ డ్రైవింగ్ పై కేసు..



**క్రైమ్ మిర్రర్ మాదాపూర్:** సీ ఓ డీ జంక్షన్ వద్ద రాంగ్ రూట్ లో ప్రమాదకరంగా వాహనాలు నడిపిన 10 మంది బైక్ రైడర్లపై మాదాపూర్ ట్రాఫిక్ పోలీసులు చర్యలు తీసుకున్నారు. ట్రాఫిక్ ఆర్ ఎస్ ఐ రాఘవేందర్ ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి, అయ్యప్ప సొసైటీ నుండి సీ ఓ డీ వైపు రాంగ్ రూట్ లో వచ్చిన 10 ద్విచక్ర వాహనాలను సీజ్ చేసి మాదాపూర్ పీఎస్ కు తరలించారు. ఈ మేరకు జతీ చీశీ 1467/26 గా కేసు నమోదు నమోదు చేశారు.






## మెరుగైన వైద్యం కొరకు సిఎంఆర్ఎఫ్ నిధులు పెంచాలి

**ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం**

**మునుగోడు క్రైమ్ మిర్రర్ ;** పేదల మెరుగైన వైద్యం కోసం అందిస్తున్న సీఎంఆర్ఎఫ్ నిధులను పెంచాలని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ప్రభుత్వాని కోరారు. మంగళవారం మునుగోడు సిపిఐ కార్యాలయంలో పలువురికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించారు. రఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా ఆరోగ్య విషయంలో మరింత నిధులను పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు రాష్ట్ర ప్రభుత్వం వైద్య రంగానికి కేటాయిస్తున్న నిధులు సరిపోక ప్రజలు ప్రైవేటు వైద్యం కోసం లక్షల రూపాయలు ఖర్చు ఖర్చు చేసి అప్పుల పాలవుతున్నారా ఆందోళన వ్యక్తం చేశారు ప్రభుత్వాలు విద్యా వైద్యాన్ని ఉచితంగా అందించాలని ఈ సందర్భంగా కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బోలుగూరి నరసింహ,బచ్చనగోని గాలయ్య ,తీర్పారు వెంకటేశ్వర్లు ,మండల కార్యదర్శులు చాపల శ్రీనివాస్ ,నలపరాజు సతీష్ ,బొడిగ సైదులు ,సత్యం పాండు ,వెంకన్న క,ట్కూరు లింగస్వామి, గోపగోని ఉదయ్ పాల్గొన్నారు

## నేడు విద్యుత్ సరఫరా కు అంతరాయం



**మునుగోడు క్రైమ్ మిర్రర్:** మునుగోడు మండల పరిధిలోని 132 కేవి గూడపూర్ ట్రాన్స్కో సబ్‌స్టేషన్‌లో ఉన్న 31.5 ఏం వి ఏ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను 50 ఏంవిఏ కి అప్‌గ్రేడ్ (సామర్థ్య పెంపు) చేస్తున్నందున, బుధవారం రోజు ఉదయం 7గంటల నుండి రాత్రి 9 గంటల వరకు 3- ఫేస్ వ్యవసాయ విద్యుత్ ఫీడర్లకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుంది అని ఏఈ నరేందర్ రెడ్డి తెలిపారు..బుధవారం ఉదయం విద్యుత్ కోతలకు ఎల్ ఆర్ ఎస్ పరిహారంగా రాత్రి వేళల్లో విద్యుత్ సరఫరా చేయడం జరుగుతుంది అని దీనికి రైతులు సహకరించాలని కోరారు.

## విద్యుత్ షాక్‌తో ఆవు మృతి



**ఎక్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (ఆమనగల్లు):** ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని జంగారెడ్డిపల్లిలో మంగళవారం ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై ఆవు మృతి చెందింది. గ్రామానికి చెందిన దుద్దు పాపయ్యకు చెందిన ఆవు మంగళవారం విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. ఈ ఘటనలో సుమారు రూ.60 వేల ఆస్తి నష్టం వాటిల్లినట్లు బాధితుడు పేర్కొన్నారు.

# భక్తి భావంతో.. అన్న ప్రసాద వితరణ పుణ్యకార్యం

**లి ఎస్సై శోభన్ బాబు,సర్పంచ్ పాలకూరి రమాదేవి**

**లి పెరుమాండ్ల యాదగిరి జయమ్మ,కుమారుల ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ**



**మునుగోడు క్రైమ్ మిర్రర్ (సెప్టెంబర్ 22):** మునుగోడు మండల కేంద్రంలోని గాంధీనగర్ 1వ వార్డులో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక చవితి ఉత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా సాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా సోమవారం రాత్రి పెరుమాళ్ల యాదగిరి - జయమ్మ దంపతులు, వారి కుమారులు ప్రమోద్ లావణ్య,ప్రణయ్ సౌమ్యశ్రీ,స్వామి,ప్రణీత్,రోహిత్ ల ఆధ్వర్యములో భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ముఖ్య అతిథులుగా స్థానిక ఎస్సై ఎం. శోభన్ బాబు, గ్రామ సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ హాజరయ్యారు. ముందుగా మండపంలో వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి కృపకు పాత్రులయ్యారు. అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై శోభన్ బాబు మాట్లాడుతూ భక్తిభావంతో పాటు సామాజిక దృక్పథంతో ఉత్సవాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. గ్రామంలో ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా జరుపుకోవాలని సూచించారు. సర్పంచ్ పాలకూరి రమాదేవి మాట్లాడుతూ.. భక్తులకు అన్నదానం చేయడం ఎంతో పుణ్యకార్యమని, ప్రశంసనీయమని పేర్కొన్నారు. అనంతరం ఈ ఉత్సవాలను విజయవంతంగా నిర్వహిస్తున్న వినాయక యూత్ అంబేద్కర్ యువజన సంఘం,సభ్యులు ముఖ్య అతిథులను, దాతలైన పెరుమాళ్ల యాదగిరి దంపతులను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మిరియాల వెంకటేశ్వర్లు,గోలి చెన్న కేశవులు, గోలి మారయ్య,ముచ్చపోతుల నరసింహ,బెల్లపు శివయ్య,వనం సురేష్,అద్దంకి వెంకటయ్య,రెడ్డిమల్ల యాదగిరి,ఉత్సవ కమిటి ,అంబేద్కర్ యువజన సంఘం నాయకులు,ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువకులు మరియు భక్తులు పాల్గొన్నారు..

# క్రషర్ నిలిపేసే వరకు పోరాటం ఆగదు

**ఆకుతోటపల్లి గ్రామ ప్రజల ఆందోళన.. అక్రమ మైనింగ్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్**



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (ఆమనగల్లు):** ఆమనగల్లు మండలం ఆకుతోటపల్లి గ్రామంలో క్రషర్ ఏర్పాటును నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ గ్రామ ప్రజలు చేపట్టిన నిరాహార దీక్షలు కొనసాగుతోన్నాయి. గ్రామ పరిధిలోని 302, 304 సర్వే నంబర్లలో జరుగుతున్న అక్రమ మైనింగ్, క్రషర్ ఏర్పాటుపై అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ గ్రామస్తులు తాసిల్దార్ కార్యాలయం ఎదుట దీక్షకు కూర్చున్నారు. గ్రామానికి సమీపంలో క్రషర్ ఏర్పాటు చేయడం వల్ల భవిష్యత్‌లో ప్రజలకు, పర్యావరణానికి ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అనుమతులు, నిబంధనలను పరిశీలించి అక్రమ మైనింగ్ జరుగుతున్నట్లయితే వెంటనే అడ్డుకోవాలని అధికారులను కోరుతున్నారు. క్రషర్ కార్యకలాపాలను పూర్తిగా నిలిపివేసే వరకు తమ ఆందోళనలను కొనసాగిస్తామని స్పష్టం చేశారు. క్రషర్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ గ్రామ ప్రజలు వరుసగా దీక్షలు చేపడుతూ తమ నిరసనను వ్యక్తం చేస్తున్నారు. రెండో రోజు కొనసాగిన ఈ నిరాహార దీక్షలో శ్రీపతి శశిధర్‌రెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ హాజీ, వార్డు మెంబర్ షేక్ సాజిద్, తెలగామల్ల విజయ్, షేక్ కాజమ్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని క్రషర్ ఏర్పాటును నిలిపివేయాలని డిమాండ్ చేశారు.

# యువసేన అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా గణేష్ నిమజ్జనం



**క్రైమ్ మిర్రర్ శంకర్‌పల్లి:** శంకర్‌పల్లి మండలంలోని పర్వేద గ్రామంలో యువసేన అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ నిమజ్జన వేడుకలు మంగళవారం ఆద్యంతం సందడిగా సాగాయి. నిమజ్జనాన్ని పురస్కరించుకుని నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను, గ్రామస్థులను విశేషంగా ఆకట్టుకున్నాయి. స్వామివారి భక్తి పాటలకు అనుగుణంగా యువత చేసిన నృత్యాలు అలరించాయి. స్వామివారి కోలాటం, బతుకమ్మ, జానపద గీతాలకు మహిళలు చేసిన నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమానికి హాజరైన గ్రామస్థులు, భక్తులు ఉత్సాహంగా తిలకించారు.

**రూ.1.50 లక్షలకు లడ్డూ వేలం**

గణేష్ ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన లడ్డూ వేలం పాటలు పోటాపోటీగా సాగాయి. యువకులు సిండికేట్‌గా ఏర్పడి లడ్డూను రూ. 1.50 లక్షలకు దక్కించుకున్నారు.

**'నో డ్రగ్స్'.. సైబర్ నేరాలపై అవగాహన**

గణేష్ నిమజ్జన వేడుల్లో శంకర్‌పల్లి పోలీసులు పాల్గొని 'నో డ్రగ్స్'తో పాటు సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

**ప్రతి ఏటా మట్టి వినాయకుడే**

'గో గ్రీన్ గణేశా' కార్యక్రమంలో భాగంగా పర్వేదలో మట్టి వినాయకుడిని ఏర్పాటు చేయడం పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో ఆలోచన కలిగించిందని గ్రామ సర్పంచ్ సురేందర్ గౌడ్ తెలిపారు. రెండు రోజుల క్రితం గ్రామ పాలకవర్గంతో సమావేశం నిర్వహించి, ఇకపై పర్వేద గ్రామంలో ప్రతి ఏటా మట్టి వినాయకుడినే ప్రతిష్ఠించాలని నిర్ణయించినట్లు ఆయన వెల్లడించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన 16 గణేష్ మండపాల నిర్వాహకులకు మట్టి వినాయక విగ్రహాల ఏర్పాటుపై సూచనలు, ఆదేశాలు జారీ చేయనున్నట్లు సర్పంచ్ పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సురేందర్ గౌడ్ కోరారు.



## పేదింటి ఆడబిడ్డ ఉన్నత చదువుకు ఉప్పల వెంకటేష్ అండ


**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** పేదింటి ఆడబిడ్డ ఉన్నత చదువుకు ఆర్థిక ఇబ్బందులు అడ్డుకాకూడదనే ఉద్దేశంతో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ఆర్థిక సహాయం అందించారు..కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండలం చౌదర్‌పల్లి గ్రామానికి చెందిన సిరి మెడిసిన్ చదువుకుంటోంది. అయితే ఆర్థిక ఇబ్బందులు ఎదురవడంతో తన చదువుకు సహాయం చేయాలని ఉప్పల వెంకటేష్‌ను కోరింది. స్పందించిన ఆయన రూ. 15 వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా విద్యార్థిని సిరి కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. పేద విద్యార్థుల ఉన్నత చదువులకు అండగా నిలవడం అభినందనీయమని గ్రామస్థులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చౌదర్‌పల్లి గ్రామ ఉపసర్పంచ్ రాజీవ్, వార్డు సభ్యుడు భారత్, ఉప్పల వెంకటేష్ ముఖ్య అనుచరుడు కేతావత్ సాయికుమార్, గ్రామ యువ నాయకులు మల్లేష్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## గణనాథుడి సన్నిధిలో మాజీ ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (ఆమనగల్లు):** ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు పోస్ట్ ఆఫీస్ కాలనీలో బజరంగ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో మంగళవారం కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్ యాదవ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ మున్సిపల్ చైర్మన్ యద్మ సత్యం, సింగిల్ విండో చైర్మన్ గంప వెంకటేష్, కౌన్సిలర్ సభ్యులు పాపిశెట్టి రాము, ఎర్రవోలు మహేష్, నాగిళ్ల జగన్, కోఆప్షన్ సభ్యుడు అబ్దుల్ ఖాదర్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరై గణనాథుడికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుత్తి బాలస్వామి అతిథులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం వినాయక మండపం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఉప్పల రాములు, నిరంజన్ గౌడ్, జహంగీర్, పూసల భాస్కర్, మీసాల వర్షిత్, మంచుకొండ చంద్రశేఖర్, గుత్తి శేఖర్, మాజీ ఎంపీటీసీ చందు నాయక్, సాయిబాబా శంకర్, డాక్టర్ చందు నాయక్, విష్ణుమూర్తి, శరత్‌రెడ్డి, బాలు నాయక్, గుత్తి దామోదర్, మురారి, అంకం సత్యం, హరీశ్, శేఖర్‌తో పాటు బజరంగ్ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.




# ఆయిల్ ఫామ్ సాగుతో బంగారు భవిష్యత్తు..



**కేశంపేట,(క్రైమ్ మిర్రర్):** వ్యవసాయ రంగంలో మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై ఆసక్తి చూపిస్తున్నారని. ఈ నేపథ్యంలో ఆయిల్‌ఫామ్ సాగు ప్రాధాన్యత సంచరించుకుంటుందని, సంప్రదాయ పంటలతో పోలిస్తే భిన్నమైన సాగు విధానాన్ని కలిగిన ఆయిల్‌ఫామ్ పంట ద్వారా రైతులకు బంగారు భవిష్యత్ ఉంటుందని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మండల పరిధిలోని అల్వాల గ్రామంలో రైతు భుజంగారెడ్డి వ్యవసాయ క్షేత్రంలో జిల్లాలో మొదటి ఫామ్ ఆయిల్ ఫామ్ పంటను ఏర్పాటు చేశారు. తొలి పంట కోత మహోత్సవ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే శంకర్, ఉద్యానశాఖ డైరెక్టర్ యాస్మిన్ భాషా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రైతులను ఆయిల్ పామ్ (పామాయిల్) సాగును ప్రోత్సహించడానికి మొక్కలు సాగు విస్తరణ డ్రిప్పు తదితర అంశాల్లో సహకరిస్తుందన్నారు.సరైన యాజమాన్య పద్ధతులు పాటిస్తూ, ఉద్యాన శాఖ, వ్యవసాయ శాఖ అధికారుల సూచనల మేరకు సాగు చేపడితే రైతులు పామాయిల్ ద్వారా మెరుగైన ఆదాయాన్ని పొందే అవకాశం ఉంటుందన్నారు. ఉద్యానశాఖ డైరెక్టర్ యాస్మిన్ భాషా మాట్లాడుతూ... రంగారెడ్డి జిల్లాలో ఇంత కాస్ట్లీ భూముల్లో కూడా రియల్ ఎస్టేట్ చేయకుండా పంట సాగు చేయడం ఎంతో అభినందనీయం అన్నారు.ప్రభుత్వ ప్రోత్సాహకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎస్టి,ఎస్సీలకు 90%, బీసీలకు 80 శాతం, ఇతర కులాలకు 70% సబ్సిడీలను అందిస్తున్నామని వాటి గురించి అధికారులను అడిగి తెలుసుకోవాలన్నారు. ఈ పంటకు కూలీలు తక్కువని వివరించారు.ఆయిల్‌ఫామ్ ఒక శాశ్వత తోటపంట అని మొక్కలు నాటిన వెంటనే దిగుబడి రాకపోయినా,సాధారణంగా మూడు నుంచి నాలుగు సంవత్సరాల తర్వాత పంట దిగుబడి ప్రారంభమవుతుందన్నారు. ఆయిల్ ఫామ్ పంటలలో ఎలాంటి నష్టాలు లేవని రైతులు భయపడాల్సిన అవసరం లేదని రైతులకు భరోసానిచ్చింది. సరైన యాజమాన్య పద్ధతులు పాటిస్తే అనేక సంవత్సరాల పాటు దిగుబడిని పొందే అవకాశం ఉందని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి సురేష్, జిల్లా వ్యవసాయ అధికారి సుజాత, అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ కిషన్ రావు, ఏడిఏ రమాదేవి,ఉద్యాన శాఖ అధికారులు హిమబిందు,రుక్మిణి, రాజేష్, తహసిల్దార్ రాజేందర్ రెడ్డి, ఇన్చార్జి ఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డి, కొత్తపేట సింగిల్ విండో చైర్మన్ శ్రీధర్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అనుమగల్ల రమేష్, స్థానిక సర్పంచ్ సురేష్ రెడ్డి తో పాటు ఆయా గ్రామాల సర్పంచులు,ప్రజాప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (తలకొండపల్లి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం లింగరావుపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొచ్చుపల్లి పెద్ద జంగయ్య అనారోగ్య కారణాలతో సోమవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, లింగరావుపల్లి గ్రామ సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు..ఈ సందర్భంగా జంగయ్య భార్య నాగమ్మకు తక్షణ ఆర్థిక సహాయంగా రూ.10 వేల నగదును అందజేశారు. అలాగే పోతిరెడ్డి జగన్ మోహన్ రెడ్డి రూ.2 వేలు, గ్రామ ఉపసర్పంచ్ బూత్కూరి వెంకటరెడ్డి రూ.వెయ్యి ఆర్థిక సహాయం అందించారు. దీంతో మృతుడి కుటుంబానికి మొత్తం రూ.13 వేల ఆర్థిక సహాయం సమకూర్చారు. ఈ సందర్భంగా కాసు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. జంగయ్య మృతి గ్రామానికి తీరని లోటని పేర్కొన్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు జగన్మోహన్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, వార్డు సభ్యులు శేఖర్, శివలింగం, జంగయ్య, లక్ష్మీదేవి, వెంకటయ్య, భాగ్య, చెన్నయ్యతో పాటు గ్రామ నాయకులు ఎల్లయ్య, చెన్నయ్య, కృష్ణయ్య, జంగయ్య, రాములు, వెంకటయ్య, దశరథం, రబ్బానీ, లోకేష్, సుకేందర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** కల్వకుర్తిలో వినాయక నిమజ్జనం జరిగే సీలార్పల్లి ఈదుల చెరువును జిల్లా కలెక్టర్ మంగళవారం సందర్శించారు. నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్.. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. చెరువు వద్ద భద్రతా చర్యలు పటిష్టంగా చేపట్టాలని, తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్ తదితర సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. నిమజ్జన సమయంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవడంతో పాటు పోలీసు, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. వినాయక నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా, సజావుగా జరిగేలా ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. తహసీల్దార్ ఇబ్రహీం, మున్సిపల్ కమిషనర్ షేక్ మహమూద్, మున్సిపల్ వైస్ ఛైర్మెన్ షాన్వాస్ ఖాన్, కల్వకుర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పుస్తకాల రాహుల్ తదితరులు ఉన్నారు.

# అధికార పార్టీ నాయకుల చెప్పుచేతల్లో ప్రభుత్వ అధికారులు!

**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** ప్రజా సమస్యలను గాలికి వదిలేసి, ఎమ్మెల్యే మనుషులమని చెప్పుకు తిరిగే వారికే, ప్రభుత్వ అధికారులు పనులు చెయ్యడంపై, యరుగండ్లపల్లి సర్పంచ్ వల్లంల సంతోష్ యాదవ్ ఫైర్ అయ్యారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన, సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో సంతోష్ యాదవ్ ప్రజా సమస్యలపై మాట్లాడారు. పార్టీలకు అతీతంగా అధికారులు సమస్యలపై దృష్టి పెట్టాలని, కొంతమందికే సొంతమనే విధంగా వ్యవహరించడంపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎలినో ప్రభావం ఒకవైపు, కరెంటు కోతలతో మరోవైపు రైతులు గోస పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాలలో కరెంటు సమస్యలు చాలా ఉన్నాయని, లూజ్ లైన్స్, అవసరం ఉన్న దగ్గర స్తంభాలు వేయాల్సిన, అవసరం ఉందని ఆయన అన్నారు. ఒక అధికార పార్టీ నాయకుడు చెప్తే, కరెంట్ ఏఈ స్తంభాలను రాకుండా చేశారని అన్నారు. మండలంలో 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని, 30 పడకలకు మార్చారని ప్రభుత్వం స్పందించి, వెంటనే 50 పడకలుగా మార్చాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో డ్యూటీ చేసే డాక్టర్ ల పేర్లు రాస్తూ, నోటీస్ బోర్డు పెట్టాలి కానీ, అధికారులు నోటిస్ బోర్డులు పెట్టడం లేదని, అధికారులు డ్యూటీకే డుమ్మా కొడుతున్నారా అంటూ ఆయన అనుమానం వ్యక్తం చేశారు. మునుగోడు వ్యాప్తంగా బెల్టు షాపులు లేవని, ఎమ్మెల్యే కోమటిరెడ్డి చెబుతూ వస్తున్నారు.. కానీ ఆయన ఆశయాలకు తూట్లు పొడుస్తూ, ఎక్సైజ్ అధికారులు జోరుగా బెల్టు షాపులకు మద్యం సరఫరా చేసేలా స్వేచ్ఛను ఇచ్చారని అన్నారు. మధ్యాహ్నం 1 కి వైన్స్ లు తెరవడం వల్ల ఉపయోగం ఏమి లేదని, ఆ లోపే గ్రామాలలో ఫుల్ అవుతున్నారని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే మంచి ఆలోచనను అధికారుల నిర్లక్ష్యంతో బ్రష్టు పట్టిస్తున్నారు అని ఆయన అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల వ్యవహారంలో రాజకీయాలు చెయ్యొద్దని, ఇందిరమ్మ కమిటీలలో సర్పంచ్ లను చేర్చి లబ్ధిదారులను ఎంపిక చెయ్యాలని కోరారు. ప్రస్తుతం ప్రభుత్వం అందించే ఐదు లక్షల సహాయాన్ని పెంచాలని, ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి చేరేలా చూడాలన్నారు. అధికారులు అధికార పార్టీ నాయకుల మాటలు విని, యరుగండ్లపల్లి గ్రామ అభివృద్ధికి అడ్డంపడితే ఊరుకునే పరిస్థితి లేదని, అవసరం అయితే పోరాడుతామని సర్పంచ్ వల్లంల సంతోష్ యాదవ్ హెచ్చరించారు. మండలంలోని అన్ని శాఖల అధికారుల పని తీరుపై, అందించే సేవలపై ఆయన ఒక్కొక్కటిగా మాట్లాడారు. ఈ సమావేశంలో సర్పంచ్ కొడాల వెంకట్ రెడ్డి, కళ్లెట్ల లింగయ్యలు తమదైన శైలిలో అధికారులకు, ప్రజా సమస్యలను వివరించారు. పెన్షన్ లబ్ధిదారులకు పైన వచ్చే 16 రూపాయలను, పోస్ట్ ఆఫీస్ వారు మింగేస్తున్నారని అన్నారు. కరెంట్ అధికారుల నిర్లక్ష్యం వల్ల, గ్రామాలలో బల్బులు కాలిపోతున్నాయని, రైతుల పంటలు ఎండిపోతున్నాయని అన్నారు. ఉపాధిహామీ పనులు చేసే కూలీలకు కనీస వసతులు కల్పించాలని అన్నారు. ఏదేమైనా మండల సర్వ సభ్య సమావేశం వాడి వేడిగా పూర్తయింది.




## ఉద్యోగ, ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

**నిరుద్యోగ యువతకు సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి పిలుపు**

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** నిరుద్యోగ యువత అందుబాటులోకి వచ్చే ప్రతి ఉద్యోగ, ఉపాధి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి సూచించారు. తుక్కుగూడలోని ప్రముఖ ఎలక్ట్రానిక్ కంపెనీలో నిర్వహించిన జాబ్ డ్రైవ్ ఇంటర్వ్యూ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ జాబ్ డ్రైవ్‌కు కల్వకుర్తి నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి మొత్తం 20 మంది నిరుద్యోగ యువత హాజరయ్యారు. వెల్దండ నుంచి 8 మంది, ఆమనగల్ నుంచి 6 మంది, కల్వకుర్తి నుంచి 2, మాడ్గుల నుంచి 2, కడ్తాల్ నుంచి 2 మంది ఇంటర్వ్యూకు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాఘవేందర్‌రెడ్డి మాట్లాడుతూ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా జాబ్ డ్రైవ్‌లను నిరంతరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అర్హత, నైపుణ్యాలకు అనుగుణంగా లభించే అవకాశాలను సద్వినియోగం చేసుకుని భవిష్యత్తుకు బలమైన పునాది వేసుకోవాలని సూచించారు. యువతకు ఉపాధి కల్పించడం ద్వారా వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు వీర, మహేష్, శ్రీనివాస్, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు చంద్రశేఖర్, ఇంటర్వ్యూకు హాజరైన నిరుద్యోగ యువత పాల్గొన్నారు.

## నల్లగొండ సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా బెజ్జం సాయి

**మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, సెప్టెంబరు 21:** నల్లగొండ జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా దామరచర్ల మండలం దిలావర్‌పూర్ సర్పంచ్ బెజ్జం సాయి నియమితులయ్యారు. హైదరాబాద్ లకిడికపూల్‌లోని తెలంగాణ పంచాయతీరాజ్ ఛాంబర్ కార్యాలయంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఛాంబర్ అధ్యక్షుడు చింపుల సత్యనారాయణరెడ్డి ఆయనకు నియామక పత్రం అందజేశారు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా చింతలపూడి భాస్కర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా చాట్ల చిరంజీవిని నియమించారు. ఈ సందర్భంగా చింపుల సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ.. సర్పంచుల సమస్యల పరిష్కారానికి నూతన కార్యవర్గం సమన్వయంతో పనిచేయాలని సూచించారు. నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ.. సర్పంచుల సంక్షేమం, గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. సర్పంచులు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. తనపై విశ్వాసం ఉంచి అధ్యక్షుడిగా నియమించినందుకు చింపుల సత్యనారాయణరెడ్డికి, మద్దతు తెలిపిన జిల్లా సర్పంచులకు బెజ్జం సాయి కృతజ్ఞతలు తెలిపారు. సర్పంచుల హక్కులు, సంక్షేమం కోసం బాధ్యతగా పనిచేస్తానని పేర్కొన్నారు.




## అంజనీపుత్ర ఎస్టేట్ ఆధ్వర్యంలో ఘనంగా గణేశ్ నవరాత్రులు

**వరసిద్ధి వినాయకుడిని దర్శించుకున్న కలెక్టర్ కుమార్ దీపక్**

**పండుగలతో సౌభ్రాతృత్వం బలోపేతం**

**మంచిర్యాల, సెప్టెంబర్ 22 (క్రైమ్ మిర్రర్) :** పట్టణంలోని సున్నంబట్టివాడ 100 ఫీట్ల రోడ్డులో అంజనీపుత్ర ఎస్టేట్స్ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన వరసిద్ధి వినాయకుడిని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మంగళవారం దర్శించుకున్నారు. మండపానికి చేరుకున్న కలెక్టర్‌కు అంజనీపుత్ర ఎస్టేట్స్ చైర్మన్ గుర్రాల శ్రీధర్, నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కలెక్టర్‌ను శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయని తెలిపారు. త్వరలో జరగనున్న నిమజ్జన వేడుకలకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందన్నారు. ప్రజలంతా కులమతాలకు అతీతంగా సోదరభావంతో పండుగలను జరుపుకోవాలని సూచించారు.



## పేదలకు మెరుగైన వైద్యం కొరకు సీఎంఆర్ఎఫ్ నిధులు పెంచాలి

**క్రైమ్ మిర్రర్,సశీస్థాన్ నారాయణపురం::** ప్రభుత్వం పేదల మెరుగైన వైద్యం కోసం అందిస్తున్న సీఎంఆర్ఎఫ్ నిధులను పెంచాలని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం కోరారు మంగళవారం మునుగోడు సిపిఐ కార్యాలయంలో సశీస్థాన్ నారాయణపురం మండలంలోని మొగుదాల సత్తయ్య 27000, గొదమగండ లలిత 21500, బొలగోని శోభారాణి 60000 లకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిని చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా ఆరోగ్య విషయంలో మరింత నిధులను పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు రాష్ట్ర ప్రభుత్వం వైద్య రంగానికి కేటాయిస్తున్న నిధులు సరిపోక ప్రజలు ప్రైవేటు వైద్యం కోసం లక్షల రూపాయలు ఖర్చు చేసి అప్పుల పాలవుతున్నారా ఆందోళన వ్యక్తం చేశారు ప్రభుత్వాలు విద్యా వైద్యాన్ని ఉచితంగా అందించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చునగోని గాలయ్య మండలకార్యదర్శులు దుబ్బాక భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

